దమ్మున్న నాయకుడు సీఎం జగన్


ఎన్నికల ప్రచారం చేస్తున్న డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి

- మేలు జరిగితేనే ఓటేయాలని ప్రజలకు విజ్ఞప్తి
- రానున్న ఎన్నికల్లో 175కి 175 సీట్లు ఖాయం
- టీడీపీ నాయకుల మోసపు మాటలు నమ్మవద్దు
- డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి

దర్శి: మీకు మేలు జరిగితేనే ఓటేయమని చెప్పే దమ్మున్న నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి..అని వైఎస్సార్‌సీపీ దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. పట్టణంలోని 6వ వార్డులో మన దర్శి మన శివన్న కార్యక్రమం ఆదివారం జరిగింది. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిలకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. దద్దాలమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. అనంతరం శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన పథకాలు ఇంటింటికీ అందాయన్నారు. రానున్న ఎన్నికల్లో 175కు 175 ఎమ్మెల్యే సీట్లు, 25కి 25ఎంపీ సీట్లు గెలవడం ఖాయమని స్పష్టం చేశారు. చంద్రబాబు తన హయాంలో చెప్పుకోవడానికి చేసిందేమీ లేక దొంగ హామీలు ఇస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో ప్రభుత్వంలో 600కు పైగా హామీలు ఇచ్చి ఒక్కటీ అమలు చేయకుండా మేనిఫెస్టోని ఆన్‌లైన్‌లో లేకుండా చేసిన దుర్మార్గుడు చంద్రబాబు అని అన్నారు. మీ బూచేపల్లి శివప్రసాదరెడ్డి ఇక్కడే ఉంటూ 20 ఏళ్లుగా దర్శి నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటున్నారని చెప్పారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ అమ్మఒడి, నాడు-నేడు, ఆసరా వంటి పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపాయన్నారు. కరోనా కష్టకాలంలో కూడా బూచేపల్లి కుటుంబం మీ అందరికీ అండగా ఉందని గుర్తు చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన కుమారుడు బూచేపల్లి శివప్రసాదరెడ్డికి, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వెంకాయమ్మ విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గాలిముట్టి దేవప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ షకీలా అమీన్ బాషా, మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కట్టెకోట హరీష్, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, నెడ్‌క్యాప్ డైరెక్టర్ సానికొమ్ము తిరుపతిరెడ్డి, రైతు విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారెడ్డి సుబ్బారెడ్డి, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాశం జయసింహారావు, డొంగరి రమేష్, కౌన్సిలర్లు పెద్దిరెడ్డి నారాయణరెడ్డి, మేడం మోహన్‌రెడ్డి, తుళ్లూరి బాబూరావు, జగన్నాథం మోహన్‌బాబు, వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గంజి వెంకటేశ్వరరెడ్డి, విద్యార్థి విభాగం కార్యదర్శి దుగ్గిరెడ్డి నారాయణరెడ్డి, బొమ్మిరెడ్డి లక్ష్మీరెడ్డి, కపురం శ్రీనివాసరెడ్డి, సుధాకర్‌రెడ్డి, పాలకొలను కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, శ్రీరామ ఆంజనేయులు, పాశం సురేష్ పాల్గొన్నారు.

చేతివృత్తుల వారిని గుర్తించింది జగనన్నే


ఎన్నికల ప్రచారంలో భాగంగా టీ పంపిణీ చేస్తున్న తాటిపర్తి చంద్రశేఖర్

యర్రగొండపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్ధాకలితో అలమటిస్తున్న చేతివృత్తుల వారి బాధలను గుర్తించి వారికి ఎనలేని సహాయం అందించారని వైఎస్సార్ సీపీ యర్రగొండపాలెం ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం టైలర్స్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. టైలర్లను ప్రోత్సహించేందుకు సంవత్సరానికి రూ.10 వేలు నేరుగా వారి బ్యాంక్ అకౌంట్లలో జమచేస్తున్నారన్నారు. దీనివలన వారి కుటుంబానికి ఆర్థికంగా వెసులుబాటు కలుగుతుందన్నారు. ఇంకా మెరుగైన పథకాల ద్వారా పేదలంతా లబ్ధిపొందాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.తనను ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కరరెడ్డిని ఒంగోలు ఎంపీగా గెలిపించాలని, రెండు ఓట్లను వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు వేయాలని కోరారు. అనంతరం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లోని టీ స్టాల్‌లో టీ తయారు చేసి ప్రజలకు పంపిణీ చేశారు. కొబ్బరిబోండాలు కొట్టి ఆకట్టుకున్నారు. పండ్ల దుకాణాల వద్ద కాసేపు నిలబడి అమ్మకాలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్‌బాష, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పి.రాములునాయక్, సర్పంచ్ ఆర్.అరుణాబాయి, సొసైటీ అధ్యక్షుడు మేడగం వెంకటరెడ్డి, ఐ.వి.సత్యనారాయణ,కందూరి గురుప్రసాద్, యద్రపల్లి సుబ్బారావు, పబ్బిశెట్టి శ్రీను, ఏకుల ముసలారెడ్డి, మొగల్ కరీముల్లాబేగ్, రోషిరెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ ఫలాలతో నిరుపేదల జీవితాల్లో వెలుగులు


సుందరయ్య కాలనీలో ఎన్నికల ప్రచారం చేస్తున్న తాటిపర్తి సుధాకర్

పెద్దదోర్నాల: నవరత్నాలతో నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని వైఎస్సార్ సీపీ యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ సోదరుడు తాడిపర్తి సుధాకర్ కొనియాడారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గంటా రమణారెడ్డి ఆధ్వర్యంలో కుమారుడు తాడిపర్తి అభినవ్‌తో కలిసి స్థానిక సుందరయ్యకాలనీలో సుధాకర్ పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ విప్లవాత్మకమైన నిర్ణయాలతో వలంటరీ వ్యవస్థను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలుచేస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రిదేనని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఇతరత్రా సేవలను వలంటీర్ల ద్వారా ప్రజలకు ఇంటి వద్దకే అందించడం హర్షనీయమని కొనియాడారు. సంక్షేమ పాలన అందించేందుకు ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో వలంటీర్లు, సచివాలయ వ్యవస్థలు ఏర్పాటు చేయడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకుంటే పథకాలన్నీ సక్రమంగా అందుతాయన్నారు. అందుకోసం తాటిపర్తి చంద్రశేఖర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని, వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ప్రజలంతా ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు అమిరెడ్డి రామిరెడ్డి, మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ మజీద్, ఎంపీపీ గుమ్మా పద్మజ, మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శి దూదేకుల రసూల్, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి గుమ్మా యల్లేష, చంద్రకాంత్ నాయక్, యక్కంటి మల్లారెడ్డి, దూదేకుల దర్గయ్య, షరీఫ్, ఇబ్రహీం, మండ్లా వెంకటేశ్వరు, వార్డు సభ్యులు బుజ్జి, కోడి మోహన్, నాగేశ్వరరావు, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అన్నా రాంబాబు గెలుపునకు కృషి చేస్తాం


మాట్లాడుతున్న శివారెడ్డి, పక్కన కృష్ణచైతన్య

మార్కాపురం: త్వరలో జరగబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ మార్కాపురం అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు గెలుపునకు, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి విజయానికి కృషి చేస్తామని మార్కాపురం దాల్ అండ్ రైస్ అండ్ ఆయిల్ లేబర్ యూనియన్ నాయకులు భరోసా ఇచ్చారు. ఆదివారం జరిగిన ఆత్మీయ సమావేశానికి అన్నా కృష్ణచైతన్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శివారెడ్డి మాట్లాడుతూ అసోసియేషన్‌లో సుమారు 300 మంది కార్మికుల కుటుంబాలు అన్నా రాంబాబు గెలుపునకు కృషి చేస్తాయన్నారు. మార్కాపురంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగరడం ఖాయమన్నారు. మరొక్కసారి జగనన్న పరిపాలన మళ్లీ రావాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారన్నారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, ఏఎంసీ మాజీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, అసోసియేషన్ నాయకులు ఆర్.రామడుగు కోటేశ్వరరావు, వీరారావు, రమేష్, వెంకటేశ్వర్లు, జి.సతీష్ పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల్లో సమన్వయంతో పనిచేయండి


సమీక్షిస్తున్న సబ్ కలెక్టర్ రాహుల్ మీనా

మార్కాపురం టౌన్: మార్కాపురం శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని సబ్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. ఆదివారం తన కార్యాలయంలో రెవెన్యూ, పోలీసు, విద్యుత్, ఆర్‌అండ్‌బీ, ఆర్టీసీ, ఫైర్, దేవదాయశాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21 నుంచి వచ్చేల 9వ తేదీ వరకూ మార్కాపురంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు జరుగుతాయని, ప్రధానంగా మే 1వ తేదీన జరిగే రథోత్సవానికి వేలాది మంది భక్తులు హాజరవుతున్న దృష్ట్యా అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈఓ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రథోత్సవానికి సుమారు 80 వేల నుంచి లక్ష మంది వరకూ భక్తులు రావచ్చని, అందుకు అధికారుల సహకారం అవసరమన్నారు. ఆర్టీసీ అధికారులు వివిధ గ్రామాల నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని, విద్యుత్ అధికారులు రథోత్సవం జరిగే సమయంలో విద్యుత్ వైర్లు రథానికి తగలకుండా ఏర్పాట్లు చేయాలని, పోలీసులు భక్తులను నియంత్రించేందుకు సిబ్బందిని నియమించాలని కోరారు. డీఎస్పీ బాలసుందరరావు మాట్లాడుతూ రథోత్సవం రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకూ ట్రాఫిక్‌ను దారిమళ్లిస్తామని తెలిపారు. రథోత్సవం జరిగే రోజు అగ్నిమాపక వాహనాలు అందుబాటులో ఉంచాలని, శానిటరీ సిబ్బందిని ప్రత్యేకంగా నియమించాలని సబ్ కలెక్టర్ ఆదేశించారు. కమిషనర్ కిరణ్‌కుమార్, తహసీల్దార్ రవికుమార్, సబ్ కలెక్టర్ కార్యాలయ ఏఓ వేణు, అసిస్టెంటు డిపో మేనేజర్ కామేశ్వరి, డాక్టర్ శ్రవణ్ తేజ, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త హరిహరరావు పాల్గొన్నారు.

జగనన్న మళ్లీ సీఎం కావాలి


ప్రజలతో మాట్లాడుతున్న కల్పనరెడ్డి

కొమరోలు: జగనన్న మళ్లీ సీఎం అయితేనే సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతాయని గిద్దలూరు వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి సతీమణి కల్పనరెడ్డి అన్నారు. కొమరోలులోని పురవీధుల్లో ఆమె ఆదివారం సాయంత్రం ప్రచారం చేశారు. ముందుగా స్థానిక షిర్డీసాయిబాబా దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కల్పనరెడ్డి, కేపీ నాగార్జునరెడ్డి సోదరిలు పద్మ, అరుణ ఇంటింటికీ తిరుగుతూ 75 సంవత్సరాల కాలంలో వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రానికి చేసిన సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. ప్రజలందరూ వైఎస్సార్ సీపీ బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి నాగార్జునరెడ్డికి, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరారు. ఎంపీపీ కామూరి అమూల్య, జెడ్పీటీసీ సారె వెంకటనాయుడు, సర్పంచ్‌లు దండు శశికళ, కాశమ్మ, రత్నాలు, జయరామిరెడ్డి, ప్రదీప్, ఎంపీటీసీలు శ్రీనివాసరెడ్డి, మౌలాలీ, సుభానీ, తిరుమలరాజు, నాయకులు రామనారాయణరెడ్డి, జనార్ధన్, విశ్వరూపం, అలెగ్జాండర్, తిరుమలనాథ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

టీడీపీ కండువాతో ప్రచారంలో వలంటీర్


కడియాల లక్ష్మితో ప్రచారం చేస్తున్న వలంటీర్

తాళ్లూరు (దర్శి): మండలంలోని తూర్పు గంగవరం గ్రామం సీ-25 వలంటీర్ సుధాకర్ ఏకంగా టీడీపీ కండువా కప్పుకుని కడియాల లక్ష్మీతో ప్రచారంలో తిరుగుతున్నాడు. అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. ఈ వలంటీర్ గంగవరం సర్పంచ్ కుమారుడు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

18 మంది వలంటీర్ల రాజీనామా


కమిషనర్‌కు రాజీనామా లేఖలు అందిస్తున్న వలంటీర్లు

మార్కాపురం: జగనన్న గెలుపు కోసం మార్కాపురం పట్టణంలోని 9వ వార్డుకు చెందిన 18 మంది వలంటీర్లు ఆదివారం తమ పదవులకు రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాలను కమిషనర్ కిరణ్‌కు అందించారు. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే జగనన్నను మళ్లీ సీఎంగా చేసేందుకు నాగేంద్ర, ఆసీఫ్, రహంతుల్లా, సౌభాగ్యలక్ష్మి, సావిత్రి, సుజాత, బీజాంబీ, రమాదేవిలు తమ రాజీనామాలను కమిషనర్‌కు అందజేశారు. జగనన్నకు మద్దతుగా ప్రచారం చేస్తామని వలంటీర్లు స్పష్టం చేశారు.

ముత్యాల తలంబ్రాలు సిద్ధం


ముత్యాల తలంబ్రాలు సిద్ధం చేస్తున్న భక్తులు

మార్కాపురం టౌన్: శ్రీదేవీ భూదేవీ సమేత శ్రీ లక్ష్మీచెన్నకేశవస్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 21వ తేదీ రాత్రి 9 గంటలకు అంకురార్పణతో ప్రారంభమయ్యాయి. అనంతరం అర్చకులు ధ్వజారోహనం చేశారు. సోమవారం రాత్రి రాయబారం ఎదుర్కోలు అనంతరం కల్యాణోత్సవాన్ని నిర్వహించనున్నారు. కల్యాణోత్సవానికి సంబంధించి ముత్యాల తలంబ్రాలు, అక్షింతలను భక్తుల ఆధ్వర్యంలో సిద్ధం చేశారు. శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి ఆలయంలో టి.వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో హిందూ చైతన్యవేదిక, శ్రీ రాజ్యలక్ష్మీ అమ్మవారి సేవా సంఘం, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ యతిరాజ సేవా సంఘం, శ్రీ కృష్ణ స్వరాంజలి మహిళా సభ్యులు అందరూ కల్యాణ తలంబ్రాలను సిద్ధం చేశారు. ప్రత్యేక పూజలనంతరం ఆలయ అర్చకులు అప్పనాచారికి, ఈఓ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు.